కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాంగ్రెస్‌కు కోనప్ప గుడ్‌బై

- అధికార పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- రేపు అధికారికంగా రాజీనామాపై ప్రకటన

కుమ్రంభీం ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కోనేరు కోనప్ప గతేడాది మార్చిలో కాంగ్రెస్‌లో చేరారు. తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల కౌటాల మండలంలో కార్యకర్తలు, సన్నిహితులతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కారు. ప్రాణహిత నదిపై వంతెన నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వంతెనను రద్దుచేసిందంటూ మండిపడ్డారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను వీర్దండి వంతెన కోసం నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని వీడుతున్న తాను స్వతంత్రంగానే ఉంటానంటూ ప్రకటించారు. కాగజ్‌నగర్‌లో గురువారం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సైతం కోనప్పను ఆహ్వానించలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా శుక్రవారం స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మద్దతుగా పెంచికల్‌పేటలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా విషయంపై ఆయన స్పందిస్తూ.. అధికారికంగా రాజీనామా చేయలేదన్నారు. రేపు అధికారికంగా కోనప్ప రాజీనామా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆయన సన్నిహితులు తెలిపారు.

కీలక ఖనిజాలకు అనూహ్య డిమాండ్

సింగరేణి సీఎండీ బలరాం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలక ఖనిజాలకు దేశంలో అనూహ్య డిమాండ్ ఏర్పడుతున్నదని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అభిప్రాయపడ్డారు. ఈ ఖనిజాల విషయంలో మన దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వరంగ సంస్థలు కృషిచేయాలని ఆయన సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ సదస్సులో సీఎండీ పాల్గొని మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్తు వాహనాలు, రక్షణ రంగాల్లో ఈ ఖనిజాల వినియోగం అధికంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 30 రకాల క్రిటికల్ మైనింగ్ (కీలక ఖనిజాల) జాబితాను విడుదల చేసిందని, వీటి ఉత్పత్తిపై దృష్టిసారించాలని కోరారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్య మయి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విచారణ పేరుతో చిత్రహింసలు పెట్టారు

- భార్యాపిల్లలను, తల్లిని బండబూతులు తిట్టారు
- హరీశ్‌రావు సార్ పేరు చెప్పాలని ఒత్తిడి తెచ్చారు
- రాత్రికిరాత్రే లైఫ్‌లేకుండా చేస్తామని బెదిరించారు
- డీసీపీ విజయ్‌కుమార్ పచ్చిబూతులు తిట్టారు
- 'నమస్తేతెలంగాణ'తో ఫోన్‌ట్యాపింగ్ కేసు నిందితుడు వంశీకృష్ణ

భార్యాపిల్లలతో కలిసి వెళ్తున్నానని చెప్పినా వినలేదు..

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): 'భార్యాపిల్లలతో కలిసి ఫంక్షన్‌కు వెళ్తున్నా నాకు పంజాగుట్ట ఎస్ఐ శివశంకర్ ఫోన్ చేసి.. డీసీపీ సారు రమ్మంటున్నారు పది నిమిషాల్లో మాట్లాడి పంపిస్తామని చెప్పారు. ఈ నెల 15న రాత్రి 7.30 గంటలకు వెళ్లిన నన్ను అర్ధరాత్రి 1:30 వరకు విచారణ పేరిట చిత్రహింసలు పెట్టారు. టెర్రరిస్టు మాదిరిగా వ్యవహరించారు. హరీశ్‌రావు, మచ్చ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలమివ్వకుంటే ఈ రాత్రికి రాత్రే లైఫ్ లేకుండా చేస్తామని బెదిరించారు..' అంటూ ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడు టీ వంశీకృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. హరీశ్‌రావు పేషీలో పని చేశానని, రెండు, మూడుసార్లు ఆయనకు ఫోన్ చేశానని, సిద్దిపేట వాసిననే కారణంతో ఎంక్వైరీకి పిలిచి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న వంశీకృష్ణ శుక్రవారం బెయిల్‌పై విడుదలయ్యారు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు తనతో వ్యవహరించిన తీరును 'నమస్తే తెలంగాణ'కు వివరించారు.

'ఫోన్‌ట్యాపింగ్ కేసులో పోలీసులు మొదటిసారి జనవరి 29న సాక్షిగా విచారణకు రమ్మని పిలిచారు. కోర్టు, రాజ్యాంగంపై నమ్మకమున్న వ్యక్తిగా వెళ్లి వారడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన. ఆ తర్వాత ఫిబ్రవరి 2, 3 తేదీల్లో పిలిస్తే వెళ్లిన. ఈ నెల 15న సాయంత్రం భార్యాపిల్లలతో కలిసి శుభకార్యానికి బంధువుల ఇంటికి వెళ్తుండగా పంజాగుట్ట ఎస్ఐ శివశంకర్ ఫోన్ చేసి డీసీపీ సార్ రమ్మంటున్నారు అని చెప్పారు. సార్ 10 నిమిషాల్లో మాట్లాడి పంపిస్తామని చెప్తే.. భార్యాబిడ్డలను వెంటబెట్టుకొని స్టేషన్‌కు వెళ్లిన.

హరీశ్‌రావు పేరు చెప్పకుంటే లైఫ్‌లేకుండా చేస్తామన్నారు..

రాత్రి 7:30 గంటలకు విచారణకు వెళ్లిన నాకు పోలీసులు సరకం చూపించారు. కేసుకు సంబంధంలేని విషయాలను అడిగారు. ముఖ్యంగా హరీశ్‌రావు, వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు. నేను చిరుద్యోగిని, నాకేం తెలియదని మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. మేం చెప్పినట్టు వింటే నీ ఉద్యోగం నువ్వు సాఫీగా చేసుకోవచ్చన్నారు. లేదంటే రాత్రికిరాత్రే లైఫ్ లేకుండా చేస్తాం' అని బెదిరించారు.

బండ బూతులు తిట్టారు..

పోలీసులు నాతో అభ్యంతరకరంగా వ్యవహరించారు.. టెర్రరిస్టులు, తీవ్రవాదులను అడిగినట్టు ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా డీసీపీ విజయ్‌కుమార్ నా భార్యాపిల్లలను, తల్లితోపాటు చనిపోయిన నాన్నను కూడా వదలకుండా పచ్చి బూతులుతిట్టారు. హరీశ్‌రావు, వేణుగోపాల్ పేర్లు చెప్పాలని తీవ్రంగా హింసించారు. చెప్పినట్టు వినకుంటే అక్రమ కేసుల్లో ఇరికించి థర్డ్‌డిగ్రీ ప్రయోగిస్తామని బెదిరించారు.

పిల్లల డైపర్లు కూడా మార్చనివ్వలేదు..

ఆరున్నర గంటలపాటు ఏకబిగిన ప్రశ్నించారు. రెండు, మూడేండ్ల పిల్లలున్నారని, వారికి ఆకలేస్తుందని చెప్పినా వినకుండా విచారణ పేరిట వేధింపులకు గురిచేశారు. వదిలిపెట్టాలని నా భార్య రోదిస్తున్నా కనికరించలేదు. పిల్లలు మలమూత్ర విసర్జన చేశారని కనీసం డైపర్లు మార్చేందుకు సమయమివ్వాలని బతిమాలినా కరుణించలేదు. పోలీసుల తీరుతో ఆ అర్ధరాత్రి వేళ నరకం అనుభవించినం.

చక్రధర్‌గౌడ్‌తో ప్రాణహాని ఉన్నది..

ఈ కేసులో ఫిర్యాదుదారు చక్రధర్‌గౌడ్‌కు నేర చరిత్ర ఉన్నది. గతంలో ఆయన దగ్గర రెండు, మూడు నెలలు పనిచేసిన. ఆయన అక్రమ వ్యవహారాలు నచ్చకే ఉద్యోగం మానేసిన. జాబ్ పెట్టిస్తానని వందలాది యువతను మోసం చేసి చక్రధర్‌గౌడ్ కోట్లు సంపాదించారు. యువతులపై లైంగికదాడి చేయగా పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనయ్. అలాంటి వ్యక్తిని పోలీసులు, ఈ ప్రభుత్వం సామాజిక సేవా కార్యకర్తగా చూపుతున్నది. అలాంటి నేరచరిత్ర ఉన్న వ్యక్తితో నా కుటుంబానికి ప్రాణహాని ఉన్నది. సిద్దిపేటకు వెళ్లాలంటే భయమైతున్నది. నా కుటుంబానికి ఏమైనా జరిగితే పోలీసులు, చక్రధర్‌గౌడ్‌దే బాధ్యత.

రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేస్తా..

ఎంక్వైరీ పేరిట పోలీసులు నన్ను, నా భార్యాపిల్లలను తీవ్ర మనోవేదనకు గురిచేశారు. ఏనాడు కనీసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లని మా కుటుంబాన్ని రోడ్డుకిడ్చారు. మరణించిన మా నాన్నను కూడా వదిలిపెట్టకుండా కుటుంబసభ్యులందరినీ దుర్భాషలాడారు. విచారణ తీరు, తనతో పోలీసులు వ్యవహరించిన వైఖరిపై రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తా. ఆయనైనా మా కుటుంబానికి న్యాయం చేస్తారని భావిస్తున్నా. లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా.

28న అఫిడవిట్‌పై వాంగ్మూలం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు: చక్రధర్‌గౌడ్ చేసిన మోసాల గురించి త్వరలో మీడియా సమక్షంలో బయటపెడతానని వంశీకృష్ణ స్పష్టం చేశారు. తాను సమర్పించిన అఫిడవిట్‌పై ఈ నెల 28న వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేయనుందని, అన్ని విషయాలు కోర్టుకు వివ-రిస్తానని చెప్పారు. ఫోన్‌ట్యాపింగ్ చేసేంత స్థాయి తనకు లేదని, న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధమయ్యానని అన్నారు. పోలీసులు పెట్టిన బాధల్ని కోర్టుకు వివరిస్తానని, వారిపై కఠిన చర్యలు చేపట్టేంత వరకు పోరాడుతానని చెప్పారు.

మూడేండ్లలోనే బీటెక్ పూర్తిచేయొచ్చు!

- 6, 7వ సెమిస్టర్స్‌లోనే పూర్తిచేసే అవకాశం
- ఐదుగురు సభ్యుల నిపుణుల కమిటీ సిఫారసు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : కావాలంటే మూడేండ్లల్లోనే బీటెక్ కోర్సు పూర్తి చేయొచ్చు. వీలైతే ఆరో సెమిస్టర్ లేదంటే ఏడో సెమిస్టర్‌లోనే పూర్తిచేసుకోవచ్చు. అయితే ఈ సమయానికి 160 క్రెడిట్స్‌ను పొందాల్సి ఉంటుంది. మిగిలిన కాలాన్ని ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్/ప్రాజెక్ట్ రూపంలో పూర్తిచేయాలి. ఇలాంటి సంస్కరణలు వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేసేందుకు, బీటెక్ కోర్సుల సిలబస్‌ను మార్చేందుకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఏఐసీటీఈ మాడల్ కరిక్యులాన్ని పరిగణనలోకి తీసుకుని కొత్త కరిక్యులాన్ని రూపొందిస్తున్నది. మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ శుక్రవారం పలు ప్రతిపాదనలు చేసింది.

కమిటీ సిఫారసులు..

- అన్ని వర్సిటీలు, కాలేజీల్లో కామన్ క్రెడిట్ విధానం ఉండాలి. సెమిస్టర్‌కు 20 క్రెడిట్స్ చొప్పున నాలుగేండ్లకు 160 క్రెడిట్స్ ఉండాలి. కావాలంటే మైనర్, అనర్స్ డిగ్రీకి మరో 20 క్రెడిట్స్‌ను పొందవచ్చు.
- కోర్ బ్రాంచీలైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కోర్సులను ఏఐ, ఎంఎల్, డాటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సులతో మిళితంచేయాలి.
- అన్ని వర్సిటీలు, కాలేజీల్లో బీటెక్ అనర్స్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌తోపాటు, మైనర్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలి.
- రెండు క్రెడిట్లతో కూడిన ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్ తప్పనిసరి. సెకండ్, థర్డ్ ఇయర్‌లో ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్‌లపై దృష్టిపెట్టాలి.
- కరిక్యులంతో సంబంధంలేకుండా సంపాదించిన క్రెడిట్స్‌ను బదలాయించుకోవచ్చు. ఉదాహరణకు నాస్కామ్ నిర్వహించే సర్టిఫికెట్ కోర్సుల ద్వారా అర్జించిన క్రెడిట్స్‌ను వాడుకోవచ్చు.
- నాలుగేండ్ల కోర్సు కాలంలో నాలుగు ఇండస్ట్రియల్/ఫీల్డ్ విజిట్స్ ద్వారా నైపుణ్యాలను అర్జించాలి.

సీఎం అనుచరులుగా మారిన పోలీసులు!

- మహిళా జర్నలిస్టుతో అనుచిత ప్రవర్తన దారుణం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచరులుగా మారి మీడియాపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. టీఎస్ 24 న్యూస్ కార్యాలయంపై పోలీసుల దాడిని శుక్రవారం ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. 'మహిళా జర్నలిస్టుపై అనుచితంగా ప్రవర్తించిన ఘటన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఉన్నది. మీడియా స్వేచ్ఛను అణగదొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తున్నది. అధికార బలంతో పోలీసులను మీడియాపై ఉసిగొల్పడం గర్హనీయం. మహిళా జర్నలిస్టుపై అక్కసుతో పోలీసులు ఓవర్ యాక్షన్ చేయడం, సీసీ కెమెరా డాటాను స్వాధీనం చేసుకోవడం మీడియా స్వేచ్ఛను కాలరాయడమే. ఇది రేవంత్‌రెడ్డి నిరంకుశ, నియంతృత్వ పాలనలో జర్నలిస్టులకు దక్కుతున్న గౌరవం. 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు, పోస్టులు పెడితే భౌతిక దాడులు! ఇదేనా మీరు చెప్పిన సోకాల్డ్ ప్రజాపాలన? ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ ఎమర్జెన్సీ పాలనను గుర్తుచేస్తున్నారు' అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

పత్తి కొనుగోళ్లలో భారీగా అక్రమాలు

- టీఆర్ నమోదులో సిబ్బంది చేతివాటం
- రైతుల నుంచి తక్కువకు కొని..ఎక్కువ ధరకు సీసీఐకి విక్రయం
- ప్రాథమిక నివేదికలో విజిలెన్స్ విభాగం వెల్లడి
- ఇప్పటికే ఏడుగురు మార్కెట్ కార్యదర్శుల సస్పెన్షన్
- త్వరలో మరికొందరికి చార్జి మెమోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గత వానకాలం సీజన్‌లో జరిగిన పత్తి కొనుగోళ్లలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు విజిలెన్స్ విభాగం గుర్తించింది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. దాని ఆధారంగా ఇప్పటికే వరంగల్, జనగామ, ఆదిలాబాద్, చెన్నూర్, భద్రాచలం, చిన్నకోడూరు, పెద్దపల్లి మార్కెట్ కార్యదర్శులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం.. త్వరలో మరికొందరికి చార్జిమెమోలు జారీచేయనున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు దళారులతో కుమ్మక్కై తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్)ల సహాయంతో రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోళ్లు జరిపి, ఎక్కువ ధరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి విక్రయించినట్టు సమాచారం. పత్తి రైతుల పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవో) వద్ద నమోదై ఉండాలి. అలా నమోదైన రైతులు మాత్రమే ఎకరాకు గరిష్ఠంగా 12 క్వింటాళ్ల వరకు మద్దతు ధర (క్వింటాలుకు రూ.7,521)తో సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించే అవకాశం ఉంటుంది. కానీ, పలు చోట్ల ఏఈవోలు పత్తి సాగుచేసిన రైతుల వివరాలను నమోదు చేయనట్టు తెలిసింది. అలాంటి రైతులు మార్కెట్లలో టీఆర్‌లు తీసుకొనే వెసులుబాటు ఉన్నప్పటికీ అందుకు అధికారులు సహకరించలేదు. దీంతో ఆయా రైతులు మద్దతు ధరతో సీసీఐకి పత్తి విక్రయించే అవకాశం లేకుండా పోయింది.

వ్యాపారులకు లబ్ధి

దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతుల పేరిట ఏఈవోల నుంచి మాన్యువల్‌గా పంటల సాగు ధ్రువీకరణ పత్రాలను పొందారు. వాటి సాయంతో క్షేత్రస్థాయిలో రైతుల నుంచి క్వింటా రూ.5,500 నుంచి రూ.6 వేలకు కొనుగోలు చేశారని, అనంతరం ఆ సరకును గ్రేడింగ్ చేసి మార్కెట్‌కు తీసుకొచ్చారని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వ్యాపారులు/దళారులతో కుమ్మక్కయిన కొందరు మార్కెట్ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు వారికి టీఆర్‌లు జారీ చేయడంతోపాటు వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వాటి సాయంతో తక్కువ ధరకు కొన్న పత్తిని వ్యాపారులు మద్దతు ధరకు సీసీఐకి విక్రయించారు. ఆ టీఆర్‌లు రైతులవా? కాదా? అని పరిశీలించాల్సిన సీసీఐ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. దీంతో అంతిమంగా రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పలు మార్కెట్లలో తనిఖీలు నిర్వహించారు. రైతుల నుంచి సేకరించిన సరకుకు, సీసీఐ కొనుగోలు చేసిన సరకుకు భారీ వ్యత్యాసం ఉండటంతోపాటు టీఆర్‌లలోనూ భారీగా తేడాలు ఉన్నట్టు ఈ తనిఖీల్లో తేలింది.

14,921 కోట్ల పత్తి కొనుగోళ్లు

గత వానకాలం సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 42.23 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. తద్వారా 25.38 లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేయడంతో 110 వ్యవసాయ మార్కెట్లు, 76 కాటన్ మార్కెట్లు, 232 పత్తి మిల్లుల ద్వారా కొనుగోళ్లు చేపట్టారు. అలా 8.42 లక్షల మంది రైతుల నుంచి రూ.14,921 కోట్ల విలువైన 20.15 లక్షల బేళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అందులో అధికారికంగా ప్రైవేటు వ్యాపారుల నుంచి 3.18 లక్షల టన్నులు, అనధికారికంగా జనవరి చివరి నాటికి వ్యాపారులు, రైతుల నుంచి దాదాపు 8 లక్షల టన్నుల పంటను కొనుగోలు చేసినట్టు సమాచారం. ఇందులో దాదాపు 5 లక్షల టన్నుల పత్తిని రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అక్రమ టీఆర్‌లతో సీసీఐకి మద్దతు ధరకు అమ్మినట్టు విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

అందరిపై చర్యలు తీసుకుంటారా?

రాష్ట్రవ్యాప్తంగా 100కుపైగా పత్తి కొనుగోలు కేంద్రాల్లో టీఆర్ అక్రమాలు చోటుచేసుకున్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో ఇప్పటివరకు 7 మార్కెట్ల కార్యదర్శులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం.. మిగిలినవారిపై చర్యలు చేపడుతుందా? లేదా? అనేదానిపై ఆసక్తి నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఈ అక్రమాలు ఎక్కువగా జరిగినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీనిపై మార్కెటింగ్ శాఖ అధికారులను సంప్రదించగా.. టీఆర్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగిందని, అందుకు బాధ్యులైన కొందరిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. మిగిలినవారిపై విచారణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడినట్టు తేలితే వారికి కూడా త్వరలోనే చార్జిమెమోలు జారీ చేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

పింఛన్ ఇప్పించండి సారూ..

' మీకు దండం పెడుతా..పింఛన్ ఇప్పించి ఆదుకోండి సారూ..' అంటూ అధికారులను నిర్మల్ జిల్లా కుభీర్ మండలం కప్రతండాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు సోమ్లా చౌహాన్ వేడుకున్నాడు. తండా నుంచి 4 కిలోమీటరు నడుచుకుంటూ శుక్రవారం కుభీర్ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో, ఎంపీవోలకు కన్నీరు మున్నీరవుతూ విన్నవించాడు. ఐదుగురు కూతుళ్లకు పెళ్లి చేశానని, భార్య, కుమారుడు కొన్ని రోజుల క్రితం మృతి చెందారని, కోడలు పట్టించుకోవడం లేదని వాపోయాడు. స్పందించిన ఎంపీడీవో, ఎంపీవోలు 'మా చేతిలో ఏమీ లేదని ప్రభుత్వం నుంచి పింఛన్ రావాలి' అని తెలిపారు. కొంత డబ్బు చేతిలో పెట్టి అక్కడి నుంచి వృద్ధుడిని పంపించారు. – కుభీర్

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgnr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2024-25 NOTICE FOR PRIVATE SALE OF GOLD 21/02/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and, which have not been regularised on be in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 11-03-2025 as shown below:

Br. Hyderabad: Ground Floor, Opp. Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad-500 001,Telangana, Ph: 040-23205381 :-
11246400031887,11246400029043,11246500001306,11246500001140,11246400037590,11246400040651,11246400036493,11246400038986,11246400034399,
11246500002213,11246400039588,11246400041097,11246400034514,11246400032914,11246100085222,11246400041089,11246400032005,11246400027181,
11246100065230,11246500001181,11246400037855,11246400034118,11246400028540,11246400037863,11246400037723,11246400029647,11246500001223,
11246400036325,11246400025231,11246100065085,11246400030584,11246400031874,11246100085073,11246400033243,11246400036345.

Br. Hyderabad/Malakpet : Ground Floor, DNO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad - 500036, Ph no. 24540000 :-
18266100118550,18266100014610,18266100017137,18266100119715,18266100019664.

Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :- 19436100054050,19436500011304,19436500011767,19436500012054,19436100057004,19436500011452,19436500011775,
19436500012138,19436100057178,19436500011494,19436500011791,19436500012161,19436400048315,19436500011502,19436500015985,19436500012260,
19436100051016,19436500011536,19436500011886,19436500012278,19436100051388,19436500011551,19436500011871,19436500012633,19436100055252,
19436500011585,19436500011916,19436500012922,19436500011205,19436500011627,19436500011965,19436500013052,19436500011262,19436500011676,
19436500011999,19436500013573,19436500011288,19436500011726,19436500012021.

Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Municipality, Hyderabad- 500 089 :- 23256500000931,23256500001095,23256500000915,23256500010046,23256400004611,23256400004603,
23256500001053,23256500001467,23256400008117,23256400007655,23256400011376,23256400007440,23256400008893,23256400010287,23256400007705.

Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam, Telangana- 507 002, Ph No. 08742228800 :-
23036100031172,23036100045883,23036100033087,23036100033558,23036100036056,23036100052865,23036100037708,23036100046177,23036100055910,
23036400052574,23036400042633,23036400050115,23036400051337,23036400053184,23036400053416,23036400050990,23036400051956,23036400053424,
23036100053181,23036100030281,23036100051125,23036100053358,23036100053515,23036100059162,23036100052112,23036100059181,23036100050107,
23036400060338.

Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :-
23086400017416,23086400010551,23086400015238,23086400010882,23086400016863, 23086400019131.

Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527:-
16026400075856,16026500012932,16026400084171,16026100195897,16026400076128,16026500012155,16026400080856,16026100196507,16026400076326,
16026400074529,16026400084197,16026400082084,16026400077381,16026500011835,16026400084577,16026400082019,16026400078082,16026500012528,
16026400084569,16026400082043,16026400078421,16026500011702,16026500012213,16026400082076,16026400079593,16026500013039,16026400073984,
16026400082100,16026400077126,16026400012660,16026400079973,16026400082001,16026400083454,16026500012163,16026400080047,16026400082068,
16026400084189,16026400080005,16026100194697,16026400012833,16026400079787,16026400079759,16026400015844,16026500013534,
16026500012677,16026400070758,16026500016792,16026500012569,16026500015885,16026400049935,16026500017691,16026400075591,16026500015893,
16026500012866,16026400082811,16026400070527,16026500012320,16026500012536,16026100196978,16026400082530,16026400072168,16026500012544,
16026400076079,16026400071293,16026400072184,16026500012478,16026400081359,16026500015844,16026400073596,16026400076813,16026400081342,
16026500016792,16026400083637,16026400076821,16026400081334,16026400071226,16026500012122,16026400076797,16026400081318,16026400071244,
16026500012619,16026400076805,16026400081326,16026400063365,16026500013146,16026400076839,16026400081821,16026400073075,16026400082704,
16026400076979,16026400075872,16026400070303,16026500012262,16026400079304,16026400079478,16026500011793,16026500013799,16026400064023,
16026400079488,16026500011942,16026400072077,16026400076565,16026400073964,16026500013310,16026400073091,16026400076870,16026400079973,
16026500014318,16026400077670,16026400082688,16026400080047,16026400063779,16026400078447,16026400084452,16026400060005,16026400071046,
16026400078629,16026400085392,16026400079759,16026400074818,16026400078256,16026400076856,16026500014227,16026500012023,16026400075625,
16026400079148,16026300016885,16026500013153,16026500013021,16026400079130,16026500033120,16026500014185,16026400073349,16026400081474,
16026300033708,16026500014128,16026100196176,16026400081482,16026300033872,16026500012551,16026400065246,16026400061466,16026300033860,
16026500011975,16026400081961,16026400076619,16026300033930,16026500016831,16026400081953,16026400076619, 16026300034003,16026300033997,
16026300033989.

Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad-500047, Ph: 040-27050638:-
166/64000051,166/64000060548,166/64000060298,166/64000055835,166/64000060983,166/64000060561,166/64000060306,166/64000065602,166/64000064184,
16676400055322,16676400060322,16676400051800,16676400057344,16676400061171,16676400060330,16676500002414,16676400053525,16676400061205,
166/64000044425,166/65000002299,166/64000053533,166/64000061437,166/64000045240,166/64000052220,166/64000052072,166/65000023072,166/64000045406,
16676400058847,16676400056320,16676500002554,16676400051487,16676400059928,16676400054181,16676500002794,16676100132264,16676400060579,
166/64000028741,166/65000002844,166/64000053046,166/64000060587,166/64000042593,166/64000044334,166/64000061858,166/61001325/9,166/64000046091,
16676100132181,16676400066032,16676400059795,16676400046089,16676400059175,16676400055660,16676400060041,16676400051149,16676400055181,
166/64000065446,166/64000064084,166/64000052212,166/64000055199,166/64000052600,166/64000061353,166/64000052352,166/64000055207,166/64000052998,
16676400061551,16676400060280,16676100132710,16676400053004,16676400061585,16676400060124,16676100132975,16676400053012,16676400062310,
166/64000062633,166/64000055538,166/64000053020,166/64000062328,166/64000055033,166/64000055546,166/64000053039,166/64000062336,166/64000055603,
16676400052386,16676400060462,16676400062476,16676400055611,16676400054168,16676400060488,16676400062484,16676